
# ఒక బొమ్మ - రెండు కథలు



రాజా! ...

రాజా!!...

నిట్టూరుస్తూ మూడోసారి అనుకోబోయింది కిరణ్మయి. 'ఎలా వున్నాడో' అని నాలుగుసార్లు అనుకుంది.

రాజా కిరణ్మయిని ప్రేమిస్తున్నాడు. కాని, ఆమె అతన్ని ఏ భావంతోనూ చూడ్డంలేదు. అతను రోజుకు నాలుగయిదుసార్లు ఆ (ఇరుకు) చిన్న సందులో తన కోసం తిరుగుతున్నట్టు మొదట 'రమేష్' ద్వారా తెలుసుకుంది. ఆ తరువాత 'అతను' తనకి పుట్టినరోజున గులాబీ గ్రీటింగ్ ఇచ్చినప్పుడు, 'తన ఫ్రెండ్ అన్న' రమేష్‌తో చెప్పింది. అయితే ఆమెలో అతని గురించి కనీసం

## టిట్ ఫర్ టాట్

తన కోసం తిరుగుతున్నాడన్న కుతూహలం కూడా లేదు. ఇంతలో సడన్‌గా ఓ వార్త. తన కోసం అంత పని చేస్తాడని అనుకోలేదు. ఏమైనా ఓ రోజు హాస్పిటల్‌కు వెళ్ళాలి. నిద్ర మాత్రలు మింగేస్తే చనిపోతారని ఎవరో అనుకుంటుంటే వింది. అతి కష్టం మీద బతికించారని ఇందాక ఎవరో రమేష్‌తో అంటుంటే వింది. ఏమైనా హాస్పిటల్‌కి వెళ్ళాలను కుంది.

మరునటి రోజు కాలేజీ నుంచి వస్తూ సందులో వున్న హాస్పిటల్‌కి బయలుదేరింది. రూమ్ దగ్గర ఆగింది. లోపలికి వెళ్ళాలంటే ఏదో జంకు. అతను ఎలా ఫీలవుతాడో? ఇంతలో లోపల్నించి దగ్గరగా నవ్వులతోపాటు మాటలు కూడా వినిపించాయి. అ ప్రయత్నంగా ఆగింది. "మొత్తానికి పెద్ద ప్రాక్టికల్ జోక్ వేశావురా!" అన్నారెవరో. "ఆ ! ఇదో పెద్ద ప్రాక్టికల్...ఏవో ఆరు నిద్రమాత్రలు మింగి, మీరంతా 'చచ్చిపోడానికి సిద్ధంగా వున్నాడు' అని చెప్పేటట్టు చేశాను. ఇంక ఆ అమ్మాయి నా దారికెలా రాదో చూస్తాను" అంటున్నాడు రాజా. ఆ రాత్రంతా నిద్రపట్టలేదు కిరణ్మయికి. చివరకు ఒక నిర్ణయానికి వచ్చి పడుకొంది.

జంధ్యాల పౌర్ణమి రోజున హాస్పిటల్‌కి వెళ్ళి వచ్చిన రెండవ రోజున తమ వీధిలో యథాప్రకారం కనిపించిన రాజాను కేకేసింది కిరణ్మయి. అది ముందే ఊహించాడు రాజా. కాని, ఇంత తొందరగా పిలుస్తుందనుకోలేదు. ఆశ్చర్యపోతూ ఆమె ఇంట్లో అడుగుపెట్టాడు. ఇంట్లో ఆమె తల్లి సాదరంగా ఆహ్వానించింది. ఇంకా ఆశ్చర్యపోయాడు. "ఏమిటో బాబు! మా అమ్మాయి ఆ విషయం చెప్పాలని రెండ్రోజులనించి ప్రయత్నిస్తోంది. ఇవాళ రోజు కూడ కలిసింది" అని లోపలికి వెళ్ళి టిఫిన్ తీసుకొచ్చి "తీసుకో బాబు" అంది. అతను తేరుకో లేకపోతున్నాడు. 'ఆహా ఏమి అదృష్టం' అనుకుంటు న్నాడు. ఇంతలో "రాజా! ఒక్కసారి మీ చెయ్యి చూపిస్తారా?" అంది. "ఎందుకో" అనుకుంటూనే చెయ్యి చాపాడు. అందమైన, మెరుస్తున్న రాఖీని తీసి అతని చేతికి కట్టింది. ఆశ్చర్యం నించి తేరుకొంటుం డగా, "రాఖీ కట్టిన చెల్లెలికి ఎంతో కొంత బహుమానం ఇస్తారు. ఏమి ఇస్తారో మీ ఇష్టం!" అంది నవ్వుతూ.

అతను తేరుకోడానికి కొన్ని వారాలు పట్టింది.

—శ్రావణి

ఎందుకో తెలీదు, అందరూ నవ్వుతారు నన్ను చూసి. అందరూ! అమ్మా, నాన్నా, పిల్లలూ, కూరగాయలమ్మాయి కొట్లో సామాన్లమ్మే మామా అంతా- ఆఖరు మా టామీ కూడా నన్ను చూసి నవ్వుతోందేమో అనిపిస్తుంది.

అప్పుడెప్పుడో అమ్మని చిన్న సైకిల్ [illegible] కాదంది. నా సైజుది కొనిపెట్టమన్నాను. సైకిల్ కొనిపెడితే నేను అన్ని సామాన్లు, కూరలు తెస్తా నమ్మా, నాన్నలాగా కాదు మంచి మంచి కాయలు తెస్తానని కూడా చెప్పాను. అమ్మ పకపకా నవ్వింది. అందరితో చెప్పి మరీ నవ్వింది. ఎందుకు నవ్వు తున్నావంటే, ఇంకా నవ్వింది. నాకు చాలా కోపం వచ్చింది. రాదా మరి...?

మొన్న కూడా అంతే అమ్మమ్మా, తాతా వచ్చారు! వస్తూ నాకు లాగూచొక్కా కూడా తెచ్చారు. నాకేం బాగా లేవు. వద్దు అన్నాను. నాకు

'శివం' - అంటే మంగళం

'ఇ' కారం శక్తి బీజాక్షరం

శివం లో శక్తి బీజం

తొలిగిపోతే 'శవం'

మిగులుతుంది-

పద్నాలుగేళ్ల కుర్రాడు బాధతో మెలికలు తిరిగే తండ్రి ముఖంలోకి తదేకంగా చూస్తున్నాడు. రెప్పవాల్చకుండా చూస్తు న్నాడు.

తండ్రి కళ్లు ఒక్కసారి గిరగిర తిరిగి చూపు నిలిచి పోయింది.



నాన్నలాగా వుండటం ఇష్టం. నాన్నలాగానే పాంట్, షర్ట్ వేసుకుంటాను. నాన్న టక్ వేస్తే వేస్తాను. నాన్న వెళ్లినట్లు కాలేజీకి మీటింగులికి వెళతాను. నాన్న పాంటూ, షర్టూ వేసుకుని కాలేజికి వెళితే నేను లాగూ, చొక్కా వేసుకుని స్కూలుకెందుకు వెళ్ళాలి? నేనూ కాలేజ్‌కే వెళతాను అన్నాను. అంతే! అందరూ గట్టిగా నవ్వేశారు. అమ్మ పనిలో సాయం చేసే నాగమ్మతో సహా అందరూ నవ్వటమే. టామీ కూడా గుర్ గుర్ మంది. అసలు నవ్వటానికేముంది ఇందులో? అడిగితే పెద్దయ్యాక తెలుస్తుందిలే అన్నారు. ఇప్పుడు మాత్రం చిన్న వాడినా? అమ్మకు అవసరమయితే సామాన్లు తెచ్చి పెడ్తున్నాను కూడా.

అప్పుడెప్పుడో అమ్మ అగ్గిపెట్టె తెమ్మని గుండ్రటి డబ్బు ఇచ్చింది. చిల్లర ఇస్తాడు జాగ్రత్తగా జేబులో వేసుకునిరా అంది. అగ్గిపెట్టె ఇచ్చి చిన్న డబ్బు ఇచ్చాడు కొట్టుషావు. అదేనంట చిల్లర అంటే. తెచ్చాను.

మళ్ళీ ఇవాళ కూడా గుండ్రటి డబ్బు ఇచ్చి అగ్గిపెట్టె తెమ్మంది. నాకు చాకొలెట్ కావాలన్నాను. సరే తెచ్చుకో అంది. కొట్టుషావు అగ్గిపెట్టె, చాకొలెట్ ఇచ్చాడు. చిల్లర ఇవ్వలేదు. చిల్లరివ్వమన్నాను.

చిల్లర రాదు సామాను ఇచ్చాను కదా వెళ్ళమన్నాడు.

అదేమిటీ అప్పుడెప్పుడో ఇచ్చావు కదా అన్నాను.

తమాషాగా చూస్తున్నాడు నా వంక. ఇక లాభం లేదని గట్టిగా మాట్లాడాను.

# ఎందుకో తెలీదు

అప్పుడు గుండ్రటి డబ్బు ఇస్తే సామానిచ్చి చిన్న డబ్బు ఇచ్చావా, లేదా? అన్నాను.

ఇచ్చాను అన్నాడు.

ఇప్పుడు కూడా గుండ్రటి డబ్బిచ్చాను కదా అన్నాను.


ఇచ్చావు అన్నాడు.

అలా అయితే ఇప్పుడు కూడా సామానిచ్చి చిన్న డబ్బు ఇవ్వాలి కదా. ఇచ్చేయి అన్నాను. సరిగ్గా నాన్నలాగానే గట్టిగా చెప్పాను. ఏది చేసినా సరిగ్గా చెయ్యి అని కోప్పడ్డాను. అంతే కొట్టుషావు పడీ పడీ నవ్వుతున్నాడు. నవ్వేందుకు ఏముంది? తమాషా! అన్నాను. ఏమీ లేదులే పెద్దయ్యాక నీకే తెలుస్తుంది అని చిన్న డబ్బు ఇచ్చాడు. మీ ఇంటి కొస్తానులే అని కూడా చెప్పాడు.

పెద్దయ్యాక తెలుస్తుందంట. ఇప్పుడు మాత్రం నేనేమైనా చిన్న పిల్లవాడినా? ఇంకొంచెం రోజుల్లో స్కూల్లో చేర్పిస్తానని అమ్మ చెప్పింది కూడా.

— భారతి

## గాథావళి



## ఆత్రేయ జ్ఞాపకం

విప్లవ భావాలతో ఎంతో ఎత్తుకెదిగి, మనస్సుని పిండే పాటల్ని పండించిన ఆత్రేయ తన చిన్ననాటి సాంప్రదాయిక విద్యని ఎలా అంతరాంతరాల్లో దాచుకున్నారో శ్రీ ఎమ్వీయల్ ఒకసారి ఇష్టాగోష్ఠిలో గుర్తు చేశారు.

పరిస్థితుల ప్రభావంతో, మారిన భావాలతో నిన్నటి రోజునే నేడు మరిచిపోతూంటే ఎప్పుడో చిన్నప్పుడు చదువుకున్నదాన్ని తడుముకోకుండా, అనర్గళంగా చెప్పగలగడం ఆత్రేయ ధారణకి గొప్ప నిదర్శనం—

చిన్నప్పుడు నేర్చుకున్న సంస్కృత భాషా పరిచయంతో శ్రీ ఆత్రేయ వేదాంత దేశికుల 'రఘువీర గద్య' కంఠస్థం చేశారట! ఎమ్వీయల్ శ్రీ ఆత్రేయని కలిసి, ఆ వెనకటి విషయాల్ని గుర్తుచేస్తే, చిన్నప్పుడు చదివిన ఆ 'రఘువీర గద్య'లో కొంత భాగాన్ని అనర్గళంగా చెప్పేశారుట! దాన్ని శ్రీ ఎమ్వీయల్ రికార్డు చేశారు. ఆ చెప్పినది అరగంటపైనే వుంది — దాన్ని మాకు వినిపించనే చేశారు కూడా!—

—ఎస్.టి.పి.వి. రామానుజాచార్యులు, నూజివీడు.


కుర్రాణ్ణి ఎవరో వెనక్కి తీసుకు వెళ్లబోయారు. అతను చెయ్యి విదిలించుకుని తండ్రి దగ్గరకు పరిగెత్తాడు. మనిషి శవంగా మారడం అప్పుడే తెలిసింది.

మరో రెండు గంటల్లో కర్మకాండ మొదలైంది.

కుర్రాడి మనస్సులో తండ్రి శవం పెనుభూతంలా ఆక్రమించింది. నాటి నుంచి పదిహేనేళ్లు అతని గమ్యాన్ని నిర్దేశించింది.

శవపూజ

అతి త్వరలో